క్లుప్తంగా

టీడీపీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దు



ప్రచారం నిర్వహిస్తున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రిటౌన్/రూరల్: మరోసారి ఎలాగైనా అధికారంలోకి రావాలని బూటకపు హామీలతో వస్తున్న టీడీపీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని గన్నెవారిపల్లి కాలనీలో మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు. జగనన్న ముఖ్యమంత్రిగా ఉంటేనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. చంద్రబాబు హామీలు నమ్మవద్దన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ పల్లె నాగేశ్వరరెడ్డి, ప్రదీప్‌రెడ్డి, పుల్లారెడ్డి రవి, వరప్రసాద్, ప్రణయ్‌రెడ్డి, రాజు, ప్రభాకర్‌రెడ్డి, ఆనంద్, రాజశేఖర్‌రెడ్డి, రాజారెడ్డి, సతీష్, హరి, కుళ్ళాయప్ప, శివ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆయన ప్రభుత్వ దివంగత ఖాజీ అబ్దుల్ హై ఖాద్రీ కుటుంబ సభ్యులను కలసి మద్దతు కోరారు. మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తున్న వైఎస్సార్‌సీపీకి మద్దతిస్తామని హామీ ఇవ్వడం సంతోషం కలిగిస్తోందని హర్షవర్ధన్‌రెడ్డి వారికి ధన్యవాదాలు తెలిపారు.

జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందాం



తిమ్మనచెరువులో ప్రచారం చేస్తున్న కేతిరెడ్డి సాయిప్రతాప్ రెడ్డి

పెద్దపప్పూరు: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసుకుందామని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి కోరారు. మంగళవారం తిమ్మనచెరువు గ్రామంలో ఆయన పర్యటించారు. ఆయన ఇంటింటికీ ఫ్యాను గుర్తుకు ఓటేయాలని గ్రామస్తులకు కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకటరామిరెడ్డి, ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వేమనాథరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ అమర్‌నాథ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు హాజీవలి, ఎంపీటీసీ అనిల్ కుమార్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పెద్దిరెడ్డి, నామనాంకపల్లి రఘునాథ రెడ్డి, పప్పక గంగరాజు, ఎర్రగుడి రవికుమార్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి



నీలకంఠారెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నేత సీబీ మంజునాథ్‌రెడ్డి

నార్పల/పామిడి: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందాడు. వివరాలు.. పెద్దవడుగూరు మండలం గుత్తివెంకటాంపల్లి చెందిన నీలకంఠరెడ్డి(55), బంధువు లక్ష్మీదేవి ద్విచక్ర వాహనంలో సోమవారం జిల్లా కేంద్రానికి వచ్చారు. రాత్రి తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా నార్పల మండలం మద్దలపల్లి వద్ద రోడ్డు నిర్మాణం కోసం తీసిన పది అడుగుల గుంతలో ద్విచక్ర వాహనం సహా కింద పడ్డారు. నీలకంఠ రెడ్డి సంఘటనా స్థలిలోనే మృతి చెందాడు. గాయపడిన లక్ష్మీదేవిని 108లో జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. కాగా గుంతకల్లు ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి అల్లుడు, పార్టీ జిల్లా కబడీ అసోసియేషన్ అధ్యక్షుడు సీబీ మంజునాథ్‌రెడ్డి, ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి మంగళవారం ఆ గ్రామానికి వెళ్లి మృతదేహం వద్ద నివాళులర్పించారు.

హుండీ కానుకల లెక్కింపు



హుండీ కానుకలను లెక్కిస్తున్న దృశ్యం

గార్లదిన్నె: మండలంలోని కోటంక కొండల్లో వెలసిన గుంటి కింద సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం దేవదాయశాఖ ఆధ్వర్యంలో శాశ్వత హుండీల్లోని కానుకల లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. భక్తులు మాఘమాసం సందర్భంగా స్వామికి సమర్పించిన కానుకలు లెక్కించగా రూ.3,30,080 నగదు వచ్చినట్లు ఈఓ బాబు తెలిపారు. కార్య క్రమంలో దేవదాయశాఖ తనిఖీ అధికారి లక్ష్మీనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

జగనన్నకు మీ చల్లని దీవెనలందించండి

- గుంతకల్లులో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి
- చంద్రబాబు, పవన్‌కు గుంతకల్లులో పోటీచేసే దమ్ముందా?
- సవాల్ విసిరిన ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి



ఈద్గా ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

గుంతకల్లుటౌన్: నవరత్నాల్లాంటి సంక్షేమ పథకాల ద్వారా పేద, మధ్యతరగతి ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపరిచి, వారి జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మరోసారి మీ చల్లని దీవెనలందించాలని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి కోరారు. మంగళవారం పట్టణంలోని 27, 28, 29, 30, 31, 32, 33, 36, 37 వార్డుల్లో వైఎస్సార్ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో 87 శాతం కుటుంబాలకు సీఎం వైఎస్ జగనన్న లబ్ధి చేకూర్చారు. అందుకే 175 స్థానాలు గెలుస్తామని ధైర్యంగా చెబుతున్నామన్నారు. నా ద్వారా ప్రజలకు మంచి జరిగి ఉంటేనే ఓటేయాలని అడిగిన ఏకైక నాయకుడు జగన్ అని, ఇలా అడిగే దమ్ము ఈ దేశంలో ఎవరికైనా ఉందా అని ఆయన ప్రశ్నించారు. బాబు ష్యూరిటీ..భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో మిమ్మల్ని మోసం చేయడానికి ఇంటింటికీ వస్తున్న టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి ఓటు అనే ఆయుధంతో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. గృహసారథులు, సచివాలయ, పోలింగ్ బూత్ కన్వీనర్లు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు జరిగిన మంచిని వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటేయించి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను భారీ మెజార్టీ గెలిపించేందుకు పాటుపడాలని దిశానిర్దేశం చేశారు.

బాబూ, పవన్‌కు గుంతకల్లులో పోటీచేసే దమ్ముందా?

గుంతకల్లు నియోజకవర్గం చరిత్రలో ఏ ఎమ్మెల్యే చేయనివిధంగా సంక్షేమం, అభివృద్ధి తన హయాంలో జరిగిందన్నారు. సీఎం జగనన్న సహకారం, నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేశాను. ఎన్నికలకు గడువు సమీపిస్తున్నా టీడీపీకి ఇప్పటికీ అభ్యర్థులు దొరకట్లేదు. అభ్యర్థులెవరైతే బాగుంటుందని రోజుకో వ్యక్తి పేరిట చంద్రబాబు ఐవీఆర్‌ఎస్ సర్వే చేయిస్తున్నారు. ఎవరొచ్చినా ఇక్కడ వైఎస్సార్‌సీపీ విజయం ఖాయం. చివరకు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పోటీచేసినా నేను గెలవకపోతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని, వారిద్దరికీ దమ్మూ, ధైర్యం ఉంటే గుంతకల్లు నుండి పోటీ చేయాలని సవాల్ విసిరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, కౌన్సిలర్లు మహాలక్ష్మి, జేసీబీ చాంద్‌బాషా, చాముండేశ్వరి, నగేష్, సుధాకర్, విద్యారాణి, కుమారి, మున్సిపల్ మాజీ చైర్మన్లు రామలింగప్ప, రామాంజనేయులు, 36వ వార్డు ఇన్‌చార్జ్ పరుశురాముడు, పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకప్ప, మాజీ కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

నివాళి



మృతదేహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

యాడికి: మండలంలోని నగరూరు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు వేణు ప్రకాష్ రెడ్డి అనారోగ్యంతో మంగళవారం ఉదయం మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నగరూరు గ్రామానికి వెళ్లి మృతదేహంపై పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట జెడ్పీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి , సీనియర్ నాయకులు భోగతి బ్రహ్మానందరెడ్డి, ఆదినారాయణ రెడ్డి ఉన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేద్దాం



పుట్లూరు మండలం జంగంరెడ్డిపేట గ్రామంలో ఓటు అభ్యర్థిస్తున్న శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు



జన సందోహం నడుమ ఎన్నికల ప్రచారం చేపడుతున్న వీరాంజనేయులు, ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి

- జగనన్నను ముఖ్యమంత్రి చేసుకుందాం
- వైఎస్సార్‌సీపీ శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

పుట్లూరు: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మరోమారు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుందామని వైఎస్సార్‌సీపీ శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు అన్నారు. మంగళవారం ఆయన 'మన ఊరికి మన వీరా' కార్యక్రమంలో భాగంగా మండలంలోని మడుగుపల్లి, జంగంరెడ్డిపేట, ఎల్లుట్ల గ్రామాల్లో ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డితో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా మడుగుపల్లి బయన్న స్వామి ఆలయం వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ప్రతి ఇంటికీ వెళ్లి జగనన్న చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. గ్రామ సచివాలయ వ్యవస్థ వల్ల చాలా ప్రయోజనం చేకూరిందని ప్రజలు ఎమ్మెల్యే అభ్యర్థి ముందు ఆనందం వ్యక్తం చేశారు. గతంలో ఏదైనా పని ఉంటే మండలకేంద్రాలకు వెళ్లాల్సిన దుస్థితి ఉండేదని.. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేయడం వల్ల ప్రభుత్వ సేవలు గ్రామాల్లోనే అందుతున్నాయన్నారు. పేదలకు మంచి చేస్తున్న జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఎమ్మెల్యే అభ్యర్థి పిలుపునిచ్చారు. కులమతాలు, వర్గాలు, పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ జగనన్న సంక్షేమ పథకాలను అందించారన్నారు. గత టీడీపీ ప్రభుత్వం ఎన్నికలకు ముందు మోసపూరిత హామీలిచ్చి, అధికారంలోకి వచ్చిన అనంతరం వాటిని విస్మరించడంతో పాటు జన్మభూమి కమిటీలతో ప్రజలను వేధింపులకు గురిచేసిందని విమర్శించారు. ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించడానికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలన్నారు. అనంతరం ఆయన డప్పు వాయించి కార్యకర్తలను ఉత్తేజపరిచారు. కార్యక్రమంలో ఎంపీపీ బి.రాఘవ రెడ్డి, జెడ్పీటీసీ పిదప సువర్ణ, పార్టీ మండల కన్వీనర్ నాగేశ్వరరావు, సర్పంచ్‌లు రామాంజనరెడ్డి, గుర్రమ్మ, లక్ష్మీదేవి, ఎంపీటీసీ లక్ష్మీదేవి, నాయకులు బి.నాగార్జునరెడ్డి, మడుగుపల్లి నాగేశ్వరరెడ్డి, మూలి వెంకటరామిరెడ్డి, మహేశ్వరరెడ్డి, బయన్న, శేఖర్, బాలరాజు, గోపాల్‌రెడ్డి, మహేష్, కంచెం శ్రీనివాసులరెడ్డి, మారుతీనాయుడు, రామక్రిష్ణారెడ్డి, ఈశ్వరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లుట్ల అంబేడ్కర్ కాలనీలో పల్లె నిద్ర

మడుగుపల్లి, జంగంరెడ్డిపేట, ఎల్లుట్ల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం అనంతరం అదే గ్రామంలోని అంబేడ్కర్ కాలనీలో వైఎస్సార్‌సీపీ శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలోని సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. మళ్లీ మన ప్రభుత్వం రాగానే సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

నేడు వీరాంజనేయుల పర్యటన

నార్పల: మన ఊరికి మన వీరా కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలం వైఎస్సార్‌సీపీ శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు పర్యటించనున్నట్లు మండల కన్వీనర్, రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ నిట్టూరు రఘునాథ్‌రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 7.30 గంటలకు దుర్గం నుంచి ప్రారంభమై సిద్దరాచర్ల, బోయకొట్టాల, గొల్లపల్లి, కమ్మకొట్టాల, మాలవాండ్లపల్లి, బండ్లపల్లి గ్రామాల్లో ఆయన ప్రచారం చేస్తారన్నారు. ప్రచారం ముగిశాక బండ్లపల్లిలో పల్లె నిద్ర చేస్తారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరై ప్రచారాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.



పల్లె నిద్రలో భాగంగా ఎల్లుట్లలోని అంబేడ్కర్ కాలనీలో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

ప్రశాంత గ్రామాలే లక్ష్యంగా పనిచేద్దాం



ప్రచారంలో భాగంగా ఇగుడూరు గ్రామంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిటౌన్: ఎలాంటి గొడవలకు ఆస్కారం లేకుండా, ప్రశాంత గ్రామాలే లక్ష్యంగా పనిచేద్దామని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. మండలంలోని బందర్లపల్లి, ఇగుడూరు గ్రామాల్లో ఆయన మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్తులు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యుల యోగ క్షేమాలపై ఆరా తీశారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేయాలని ఆయన కోరారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. గడప వద్దకే ప్రభుత్వాన్ని తీసుకొచ్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. మరోసారి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీని అధికారంలోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రాజు, మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ ఓబుల రెడ్డి, సీనియర్ నాయకుడు రామేశ్వరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ పల్లె నాగేశ్వరెడ్డి, నాయకులు పుల్లారెడ్డి, హనుమంతరెడ్డి, యదునందన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, క్రిష్ణారెడ్డి, పుల్లారెడ్డి, మురళీధర్‌రెడ్డి, బాలరాజు, నారాయణస్వామి, రాజు, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓడిపోతామన్న భయంతోనే జేసీ ప్రలోభాలు



ఎమ్మెల్యే పెద్దారెడ్డి

తాడిపత్రిరూరల్: ఎన్నికల్లో ఓటమి భయం పట్టుకొన్న జేసీ ప్రభాకర్‌రెడ్డి తన మద్దతుదారుల ద్వారా వైసీపీ వర్గీయులను ప్రలోభవాలకు గురిచేస్తున్నాడంటూ మంగళవారం ఎమ్మెల్యే పెద్దారెడ్డి మండిపడ్డారు. ఈమేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటనలో విడుదల చేశారు. పట్టణంలోని టైలర్స్ కాలనీకి చెందిన మసూద్ మున్సిపల్ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరపున కౌన్సిలర్‌గా పోటీ చేశాడన్నారు. పార్టీకి మద్దతుగా ఉన్న మసూద్‌తో పాటు అల్లాబాకాష్‌ను టీడీపీలో చేరితే రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలు ఇప్పిస్తామంటూ జేసీ అనుచరులు ఒత్తిడి తీసుకు వస్తున్నారన్నారు. మాట వినకుంటే అనుచరుల ద్వారా బెదిరిస్తున్నాడన్నారు. గత ఎన్నికల సమయంలో టీడీపీ వీడి వైఎస్సార్‌సీపీలోకి వచ్చిన వారిని సైతం ప్రలోభాలకు గురిచేస్తున్నాడన్నారు. వారికి డబ్బు ఎర చూపిస్తూ టీడీపీలో చేరాలని ఫోన్ చేసి ఒత్తిడి చేస్తున్నాడన్నారు. ఎన్నికల్లో నిజాయతీగా గెలవలేక అడ్డదారులు తొక్కడం జేసీకి చెల్లిందన్నారు. ప్రజా మద్దతు వైఎస్సార్‌సీపీకి ఉండటాన్ని జీర్ణించుకోలేక అక్కసుతో వక్ర మార్గాలను అన్వేసిస్తున్నాడన్నారు. 40 ఏళ్ల రాజకీయమని చెప్పుకునే జేసీని 2019 ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించారన్నారు. ఎన్నికల ప్రచారం చేస్తున్న జేసీకి ప్రజా మద్దతు కరువైందన్నారు. గతంలో చేసిన అరాచకాలను ప్రజలు మరచిపోలేదన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలవగానే తాడిపత్రిలో అసాంఘిక కార్యకలాపాలు అరికట్టించామన్నారు. రౌడీయిజం, గొడవలు లేకుండా ప్రశాంతంగా తాడిపత్రిని ఉంచామన్నారు. అభివృద్ధికి పెద్దపీట వేశామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలందరికి అందుతున్నాయన్నారు. జేసీ, ఆయన అనుచరుల బెదిరింపులు, ఒత్తిడులు, ప్రలోభాలు, దౌర్జన్యాలకు వైఎస్సార్‌సీపీ నాయకులు, మద్దతుదారులు భయపడరన్నారు. వీటిపై ఎన్నిక సంఘం , పోలీసుశాఖ దృష్టికి తీసుకెళ్తామన్నారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులకు పార్టీతోపాటు తాను అండగా ఉంటానని ఎమ్మెల్యే పెద్దారెడ్డి తెలిపారు.

సంక్షిప్త వార్తలు

మున్సిపల్ ఉద్యోగుల సస్పెండ్

తాడిపత్రిరూరల్: మున్సిపల్ కార్యాలయంలో ఆర్ఎస్ఎంఆర్‌గా పనిచేస్తున్న ఇద్దరిని మంగళవారం ఎన్నికల సంఘం సస్పెండ్ చేసింది. మున్సిపాలిటీలో విధులను పట్టించుకోకుండా ప్రచారాల్లో పాల్గొంటున్నారన్న ఫిర్యాదులపై తిరుపాల్‌రెడ్డి, జేసీ సూర్యనారాయణరెడ్డి సస్పెండయ్యారు.

జూదరుల అరెస్ట్

పెద్దవడుగూరు: మండలంలోని కోనాపురం సమీపంలో పేకాట ఆడుతున్న ఐదుగురిని మంగళవారం అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ శ్రీనివాసులు తెలిపారు. వారి నుంచి రూ.11,430 నగదు, పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నామన్నారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు చేశామన్నారు.

చెక్ పోస్టుల తనిఖీ

గుత్తి: గుత్తి, గుత్తి ఆర్‌ఎస్‌లలోని చెక్ పోస్టులను మంగళవారం సెబ్ అడిషనల్ ఎస్పీ రామకృష్ణ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులు పరిశీలించారు. సారా, మద్యం, నగదు, గంజాయి వంటివి అక్రమంగా రవాణా కాకుండా ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

కేంద్ర బలగాల కవాతు

పెద్దపప్పూరు: మండలంలోని ముచ్చుకోట, వరదాయపల్లి, చిక్కేపల్లి, చాగళ్లు గ్రామాల్లో సీఐ రోషన్, ఎస్‌ఐ శరత్ చంద్ర ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ దళాలు కవాతు నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ ప్రశాంత వాతారణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పని చేస్తున్నారన్నారు.

రెడ్డిపల్లిలో 'ఆరోగ్య సురక్ష'

బుక్కరాయసముద్రం: మండలంలోని రెడ్డిపల్లి సచివాలయం-1లో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 471 మంది పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు స్వాతి లక్ష్మి, లక్ష్మీనారాయణ, నవ్య, సీహెచ్‌ఓ మోహన్‌రావు, పీహెచ్‌ఎన్ చెన్నమ్మ, సూపర్‌వైజర్ ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

'కార్పొరేట్ కళాశాలల్లో చేరొద్దు'

గుత్తి: మానసిక ఒత్తిడికి గురి చేసే కార్పొరేట్ కళాశాలల్లో చేరవద్దని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు టెన్త్ విద్యార్థులకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు రమేష్ ఆధ్వర్యంలో సభ్యులు బాలాజీ, మధు, ధన, వినయ్ తదితరులు టెన్త్ పరీక్షా కేంద్రాల వద్దకు వెళ్లి కరపత్రాలందజేశారు.

పామిడిలో చోరీలు

పామిడి: పామిడిలో సోమవారం రాత్రి వరుస చోరీలు జరిగాయి. స్థానిక పోలీస్‌స్టేషన్ ఎదుట ఉన్న పరువుల షాపుతో పాటు సెల్, డ్రైక్లినింగ్, చెప్పుల షాపులో ఓ అంగతుడు చొరబడ్డాడు. సెల్‌షాపులో రూ.1500, మెడికల్‌షాపులో రూ.200, టీ షాపులో రూ.50, దుకాణంలో రూ.6 వేలు విలువ చేసే సిగరెట్ ప్యాకెట్ బండిల్ దోచుకెళ్లాడు. అంగతుని చోరీ షాపుల్లోని సీసీ కెమెరాల్లో సంక్షిప్తమైంది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ బెస్తరాజు తెలిపారు.

అశ్వ వాహనంపై చెన్నకేశవుడు

యాడికి: బ్రహ్మోత్సవాల్లో భాగంగా 9వ రోజు మంగళవారం రాత్రి శివలక్ష్మీ చెన్నకేశవ స్వామి అశ్వ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి 10 గంటలకు తొమ్మండ్రు మద్దిలేటి, సత్యనారాయణ వంశీయుల ఆధ్వర్యంలో అశ్వ వాహనంపై చెన్నకేశవ స్వామి ఉత్సవ విగ్రహాన్ని కొలువు తీర్చి గ్రామోత్సవం నిర్వహించారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

గుత్తి/రూరల్: పట్టణంలోని తాడిపత్రి రోడ్డులో మంగళవారం అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను సెబ్ పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని సీజ్ చేశారు. సెబ్ సీఐ శివ సాగర్, ఎస్‌ఐ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని సీజ్ చేశారు. ట్రాక్టర్ డ్రైవర్ అరేంద్రపై కేసు నమోదు చేశారు.

200 సపోటా చెట్ల దగ్ధం

నార్పల: మండలంలోని కురుగానపల్లిలో మంగళవారం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో 200 సపోటా చెట్లు, డ్రిప్పు, పైపులు దగ్ధమయ్యాయి. రూ.ఆరు లక్షలకు పైగా పంట నష్టం వాటిల్లిందని బాధిత రైతు పద్మనాభరెడ్డి వాపోయాడు.రైతును ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

గుత్తి రూరల్: మండలంలోని ధర్మాపురంలో నాగలక్ష్మి అనే మహిళ సోమవారం అర్ధరాత్రి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. పోలీసుల వివరాల మేరకు.. నాగలక్ష్మితో పాటు ఆమె కుటుంబసభ్యులను అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తరచూ అక్రమంగా పోలీసు కేసులు పెడుతూ వేధిస్తున్నాడు. అతడి వేధింపులు అధికం కావడంతో తీవ్ర మనస్థాపానికి గురైన నాగలక్ష్మి విషద్రావకం తాగి ఆత్మహత్యకు యత్నించింది. అపస్మారక స్థితిలో పడి ఉన్న ఆమెను కుటుంబసభ్యులు వెంటనే గుత్తి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనంతరం ఆమెను అనంతపురం తరలించారు.

సచివాలయ సర్వేయర్ మృతి



నారాయణ స్వామి(ఫైల్)

పుట్లూరు:కిడ్నీ సంబంధిత వ్యాధి తో కోమటికుంట్ల గ్రామ సచివాలయ సర్వేయర్ నారాయణస్వామి(30) మంగళవారం మృతి చెందాడు. మండలంలోని బాలాపు రానికి చెందిన చిన్న నారాయణస్వామి, భాగ్యలక్ష్మికి ఇద్దరు కుమా రులు. పెద్ద కుమారుడు నారాయణస్వామి కోమటికుంట్ల గ్రామ సచివాలయంలో సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఇతడు కిడ్నీ సంబంధిత సమస్యతో బాధపడుతూ డయాలసిస్ చేయించుకుంటున్నాడు. పరిస్థితి విషమంగా మారడంతో మంగళవారం మృతి చెందాడు. తహసీల్దార్ మల్లికార్జునస్వామి, రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ఆ గ్రామానికి వెళ్లి మృతదేహం వద్ద నివాళులర్పించారు.

ఎన్నికల నియమావళి పాటించాలి

గుంతకల్లు/గార్లదిన్నె: ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలని ఆర్‌డీఓ వాకా శ్రీనివాసులు రెడ్డి సూచించారు. మంగళవారం గుంతకల్లులోని ఆర్డీఓ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులకు ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పించారు. మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, తహసీల్దార్లు శేషఫణి, భారతి, చంద్రమోహన్‌నాయక్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ఆదినారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకులు వై.సందీప్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రం గార్లదిన్నె, కల్లూరు, పెనకచెర్లడ్యాంలో ఎరువుల షాపులను ఏఓ సోమశేఖర్ తనిఖీ చేసి ఎన్నికల నిబంధనలు పాటించాలని యజమానులకు సూచించారు.

వైఎస్సార్ సీపీ ఆత్మీయ పలకరింపు

గుత్తి: పట్టణంలోని 13, 21వ వార్డుల్లో మంగళవారం వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి, పట్టణ కన్వీనర్ పీరా, కౌన్సిలర్లు వాల్మీకి శివ, మర్తాడు హసీనా ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. మాజీ ఎంపీపీ కోనా మురళీధర్‌రెడ్డి, జిల్లా నాయకుడు మధుసూదన్ రెడ్డి, కౌన్సిలర్లు నజీర్, కేవీ రమణ, ఫరూక్, జిల్లా ఉపాధ్యక్షుడు సీవీ రంగారెడ్డి, జిల్లా మైనార్టీ కార్యదర్శి కటిక ఖురేషి అన్వర్, నాయకులు ఫయాజ్, డిష్ అన్వర్, రవూఫ్, మర్తాడు అన్సార్, మర్తాడు దాదా పీర్, రమేష్‌రెడ్డి, షఫీ,దస్తగిరి, చెన్నాజీ, విశ్వనాథ్‌రెడ్డి, అబ్దుల్, కోనా నిషాంత్ రెడ్డి, శివ, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్ల స్వాధీనం

గార్లదిన్నె: మండల కేంద్రంలో మంగళవారం అక్రమంగా మద్యం తరలిస్తున్న ఓ వ్యక్తిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ మహమ్మద్ గౌస్ తెలిపారు. శింగనమల మండలం ఆకులేడుకు చెందిన నరసప్ప అనుమతి లేకుండా 14 మద్యం బాటిళ్లు తీసుకెళ్తున్నట్లు సమాచారం రావడంతో.. అతన్ని అదుపులోకి తీసుకొని మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. అతడిపై కేసు నమోదు చేశామన్నారు.

పెద్దవడుగూరు: మండలంలోని క్రిష్టిపాడులో అక్రమంగా మద్యం బాటిళ్లను విక్రయిస్తున్న ఓబిలేసు అనే వ్యక్తిని మంగళవారం అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ శ్రీనివాసులు తెలిపారు. అతడి నుంచి 8 క్వాటర్ బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. అతడిపై కేసు నమోదు చేశామన్నారు. అనుమతి లేకుండా మద్యం విక్రయిస్తే ఎంతటివారైనా సరే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మద్యం విక్రేత అరెస్టు

గుత్తి: పట్టణంలోని గుంతకల్లు రోడ్డులో బోయ అజయ్ అనే వ్యక్తి మంగళవారం అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా సెబ్ పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. సీఐ శివ సాగర్, ఎస్‌ఐ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది దాడులు నిర్వహించారు. మద్యం విక్రయిస్తున్న అజయ్‌ను అరెస్టు చేసి, 30 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితున్ని కోర్టులో హాజరు పరిచగా జడ్జి రిమాండ్‌కు ఆదేశించారని సీఐ తెలిపారు.

తాడిపత్రి అర్బన్: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసి, 39 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు అర్బన్ సీఐ మురళీకృష్ణ తెలిపారు. పట్టణంలోని క్రిష్ణాపురం 5వ రోడ్డులో టైలర్స్‌కాలనీకి చెందిన గోపాల్‌రెడ్డిని అదుపులోకి తీసుకుని మద్యం బాటిళ్లనుసీజ్ చేశామన్నారు. అతడిపై కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు.

బీటెక్ విద్యార్థుల 'ప్రాజెక్ట్ ఎక్స్‌పో'

బుక్కరాయసముద్రం: మండలంలోని రోటరీపురంలో ఉన్న ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ అండ్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో బీటెక్ నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ప్రాజెక్ట్ ఎక్స్‌పో నిర్వహించారు ప్రిన్సిపాల్ బాలక్రిష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ప్రాజెక్ట్‌ల రూప కల్పనలో మెలకువలు పాటించాలన్నారు. కార్యక్రమంలో సీఎస్ఈ విభాగం అధిపతి వీర ప్రకాష్, టీపీఓ డాక్టర్ రంజిత్‌రెడ్డి, సీఎస్ఎం హెచ్‌ఓడి డాక్టర్ హేమంత్ కుమార్ యాదవ్, సీఎస్ఈ హెచ్‌ఓడి డాక్టర్ చిత్ర లింగప్ప, ఐక్యూఏసీ డైరెక్టర్ డాక్టర్ సాయి చైతన్య కిషోర్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

గుత్తి: మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి ఎద్దడి నివారణకు మున్సిపల్ ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. బోర్లు ఏర్పాటుకు ఏఎస్‌సీ నిధులు రూ.49 లక్షలు మంజూరయ్యాయి. పామిడి పెన్నా నది ప్రాంతంలో ఆరు బోర్లు, గుత్తి ప్రాంతంలో ఆరు బోర్లు వేయనున్నారు. బోరు ఏర్పాటు ప్రాంతాలను మంగళవారం మున్సిపల్ పబ్లిక్ హెల్త్ ఎస్ఈ శ్రీనాథ్ రెడ్డి, ఈఈ సతీష్ చంద్ర, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు పరిశీలించారు. రెండు రోజుల్లో సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.